'మొదట్లోనే అలా అఘోరించలేకపోయావా?'....



# మల్లెమొక్కలు

వంకదారు సాత్యకిరావు

★

నేను స్టేషనుకి వచ్చి టికట్ కొనుక్కొని బండి ఎక్కాను. బండి బెజవాడ స్టేషనులో ఆగింది. జేబులో వున్న అణాతో అరకప్పు టీ త్రాగివచ్చి మళ్ళీ బండి ఎక్కాను. బండి కదిలే సమయాన నేను కూర్చున్నపెట్టెలోకే వచ్చాడు టికట్ కలక్టర్.

అందరినీ చెక్‌చేస్తూ నా దగ్గరకూ వచ్చాడు. "టికెట్ ! టికెట్ !!" అన్నాడు. ఇంతలో వాని కళ్ళకు నావద్దనున్న మల్లెమొక్కలు కన్పించినవి. జేబులో వున్న టికట్ తీసి చూపించాను కాని వాడి కళ్ళన్నీ ఆ మొక్కలమీదే వున్నవి.

"ఇవెవరివి ?" అన్నాడు. నేను మాట్లాడ లేదు. "యీ మొక్కలు మీవేనా ?" అన్నాడు యీసారి నావంక చూస్తూ.

"అవునండి సార్ !" అన్నాను కోపంగా.

"పేస్ చేయించారా ?'' అన్నాడు.

నాలుగు మొక్కలేగా అనే వుద్దేశ్యముతో నేను పేస్ చేయంచలేదు. అదీగాక దగ్గిర డబ్బులు లేవు. చేయించలేదు అన్నాను ధైర్యంతో.

"పేస్ చేయించకుండా రైల్లో తీసుకెళ్లడానికి వీలులేదు. ఆ డబ్బులు నా కివ్వండి. పేస్ రాపిస్తాను'' అంటూ జేబులోనుంచి ఒక పుస్తకం బయటకు తీశాడు.

ఆ మాట వినగానే నా పైప్రాణాలు పైనే పోయినవి. దగ్గిర డబ్బువుంటే పారేసేవాణ్ణే. లేదుగా ; అందుచేత ''పేసక్కరలేదు !'' అన్నాను మొండితనంగా. బండి శరవేగంతో పోతూంది. ''అలాగైతే మొక్కలు తీసుకెళ్ళడానికి వీల్లేదు'' అని పట్టుబట్టాడు టికట్‌కలక్టర్. నాకు ఒళ్లు మండింది. ఎక్కడలేని కోపం వచ్చింది.

''వీల్లేదా ?'' అని రెట్టించాను.

"లేదు'' అన్నాడు ఆ మొక్కలవంకే విర్లక్ష్యంగా చూస్తూ.

''వీల్లేదా ?'' అని తిర్గి రెట్టించాను.

''లేదు !'' అన్నాడు ఆ మొక్కలనుంచి దృష్టి మరల్పకుండా.

''అయితే....ఇ....దు....గో'' అంటూ ఆ మొక్కలను కిటికీలోంచి బయట పొలాల్లోకి విసిరివైచాను ఉక్రోషంతో.

''అ....ర....రే....! నాకైనా ఇచ్చారుకాదే'' అంటూ టికట్‌కలక్టరు ఆ మొక్కలమీద తన కున్న ఆపేక్షను, నిస్పృహను వెలిబుచ్చాడు.

"మొదట్లోనే అలా అఘోరించకపోయావా?" అన్నాను. ఇంతలో మా స్టేషను వచ్చింది. నేను రైలుదిగి ఇంటికి వెళ్ళిపోయాను.

---

## మహిమ గల మనిషి

మటన్‌చేరికి ఒక యోగిపుంగవుడు వచ్చి యున్నాడు. ఆయన వయస్సు 684 వత్సరాలని అంటాడు. మంచి బలిష్ఠుడు, నిత్యసంతోషి. అనుమానంపైన ఇటీవల పోలీసువారు అతన్ని బంధించి, తిరుగ వదలివేసినారు. ఆయనిప్పుడు విశ్రాంతగా పర్యటనం చేస్తున్నాడు.